చిన్నారెడ్డి మంత్రిగా ఏం చేశారు..?

- **ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి**

భూత్పూర్, నవంబర్ 15 : మాజీ మంత్రి చిన్నారెడ్డి మంత్రిగా ఉండి నియోజక వర్గానికి ఏమీ చేసినాడని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. బుధవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని చౌలతండా, వెల్కిచర్ల, భట్టుపల్లి, మద్దిగట్ల గ్రామాల్లో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని వెల్కిచర్ల, మద్దిగట్ల, భట్టుపల్లి గ్రామాలు వనపర్తి నియోజకవర్గంలోనే ఉండేవి, కాంగ్రెస్ ప్రభుత్వంలో మాజీ మంత్రి చిన్నారెడ్డి మంత్రిగా ఉండి ఏమీ ఒరగబెట్టారని పేర్కొన్నారు. లట్టుపల్లి నుంచి 2కిలో మీటర్లు కాలువ తీసుకు వస్తే మద్దిగట్ల, వెల్కిచర్ల, కప్పెట గ్రామాలకు సాగునీరు పుష్కలంగా వచ్చేవి. చిన్నారెడ్డికి ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నట్లు ఆయన తెలిపారు. అందరు కారు గుర్తుకు ఓటువేసి బారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, నర్సింహాగౌడ్, సర్పంచులు శ్రీనునాయక్, ఆంజనేయులు, పద్మజక్కిరెడ్డి, ప్రియాంకరెడ్డి, మూడా డైరెక్టర్లు చంద్రశేఖర్‌గౌడ్, సాయిలు, మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణగౌడ్, సత్యనారాయణ, నాయకులు గోప్లాపూర్ సత్యనారాయణ, మురళీధర్‌గౌడ్, నర్సింహ, నాగన్న, సుదర్శన్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

మూసాపేటలో..

మూసాపేట, నవంబర్ 15 : నాటి చీకటి బతుకుల కాంగ్రెస్ పాలన మళ్లీ మనకు వద్దు అని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చెప్పారు. మూసాపేట మండల కేంద్రంతోపాటు సంకలమద్ది, కొమిరెడ్డిపల్లి గ్రామాల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆయా గ్రామాల్లో నాయకులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సార్థ్యంలో కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఇప్పుడిప్పుడు మన బతుకులు బాగుపడుతున్నాయని చెప్పారు. సీఎం కేసీఆర్ ముందు చూపుతో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో దేశంలోనే తెలంగాణ అన్ని రంగాల్లో మొదటి స్థానంలో నిలిచామని చెప్పారు. మంచి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను కాదని ఒక్క ఓటు కూడా పక్కకు పోకుండా కారు గుర్తుకే వేయాలని కోరారు. జిల్లా మంత్రిగా ఉండి ఏం చేయని చిన్నారెడ్డి నేడు గ్రామాల్లో తిరుతూ నీతులు చెప్తున్నారని, ప్రజలకు మంచి చేయాలని సోయి లేని నాయకులకు పదవులు ఇస్తే నష్టపోక తప్పదని చెప్పారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, యువకులు ఉన్నారు.

మూసాపేట : ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర అసెంబ్లీ బరిలో 12 మంది అభ్యర్థులు

దేవరకద్ర, నవంబర్ 15 : దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం బుధవారంతో పూర్తికావడంతో అసెంబ్లీ ఎన్నికలలో 12 మంది అభ్యర్థులు పోటీలో ఉంటున్నట్లు రిటర్నింగ్ ఎన్నికల అధికారి నటరాజ్ తెలిపారు. దేవరకద్ర అసెంబ్లీ స్థానానికి 16 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా అందులో ఇద్దరు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించబడ్డాయి. దీంతో 14 మంది అభ్యర్థులు ఉండగా బుధవారం స్వతంత్ర అభ్యర్థి లు మోడల బాలకృష్ణ, అజిజ్‌ఖాన్ ఇద్దరు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. దీంతో ఎన్నికల బరిలో 12 మంది ఉన్నారు.

మదనాపురం : అజ్జకొల్లులో ప్రచారం చేస్తున్న నాయకులు

మూసాపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మూసాపేట : కందూరులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దేవరకద్ర : జీనుగరాలలో ప్రచారం చేస్తున్న నాయకులు

గ్రామాల్లో జోరుగా ప్రచారం

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 15 : అందరికీ అందుబాటులో ఉంటూ, నేను ఉన్నానని అండగా నిలబడే మన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పలువురు అన్నారు. బుధవారం అడ్డాకుల మండల కేంద్రంతోపాటు కందూరు, పోన్నకల్, శాఖాపూర్, కాటవరం, గుడిబండ, రాచాల, తిమ్మాయిపల్లి, తిమ్మాయిపల్లి తండా తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే ఆలను గెలిపించాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ, అమలు చేసిన సంక్షేమ పథకాలను తెలియజెస్తు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మూసాపేటలో..

మూసాపేట, నవంబర్ 15 : మండల కేంద్రంతోపాటు నిజాలాపూర్, వేముల, నందిపేట, దాసరిపల్లి, కొమిరెడ్డిపల్లి, సంకలమద్ది, తుంకినిపూర్, అచ్చాయిపల్లి, జానంపేట, చక్రాపూర్, స్పూర్తితండా, పోల్కంపల్లి, తిమ్మాపూర్ తదితర గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ముమ్మరంగా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పత్రాలను అందజేస్తూ కారు గెలిపిస్తే అమలు చేసే సంక్షేమ పథకాలను, చేపట్టె అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మదనాపురంలో..

మదనాపురం, నవంబర్ 15 : తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని జెడ్పీటీసీ కృష్ణయ్య అన్నారు. బుధవారం మండలంలోని అజ్జకొల్లులో స్థానిక నాయకులతో కలిసి దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తరపున ఇంటింటి ప్రచారం చేస్తూ కారుగుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాములు, సింగిల్‌విండో డైరెక్టర్ నర్సింహులు, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, గ్రామాధ్యక్షుడు శాంతమూర్తి, రైతుబంధు సమితి గ్రామ కోఆర్డినేటర్ రాములు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శం

దేవరకద్ర, నవంబర్ 15 : సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జేట్టి నర్సింహారెడ్డి, మూడా డైరెక్టర్ కర్ణం రాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మండలంలోని జీన్గురాలలో గడపగడపకు వెళ్లి నాయకులు బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోతో నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ రాకముందు, ప్రస్తుతం గ్రామంలో జరిగిన అభివృద్ధిపై ప్రజలకు వివరించి అసెంబ్లీ ఎన్నికలో అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే ఆలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మాజీ మండలాధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, నాయకులు వెంకటేశ్, బాలస్వామి, ఆంజనేయులు, కొండశ్రీనివాస్‌రెడ్డి, బాలరాజు, మునీర్, కుర్వరాము, ఆశన్న, బద్రీ, శ్రీనివాస్‌రెడ్డి, రాధాకృష్ణ, జయ్యద్ జక్కి, అంజి పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- **ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల**

కురుమూర్తిలో ప్రచారం చేస్తున్న ఆల మంజుల

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), నవంబర్ 15 : తెలంగాణలో పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి క్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల పేర్కొన్నారు. బుధవారం చిన్నచింతకుంట మండలం కురుమూర్తి, అమ్మాపూర్ గ్రామాల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని ఆమె స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారుగుర్తుకు ఓటు వేసి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై

బీఆర్ఎస్‌లో చేరికలు

దేవరకద్ర, నవంబర్ 15 : రాష్ట్రంలో జరిగి అభివృద్ధిని చూసి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి ఆయా పార్టీలా నాయకులు బీఆర్ఎస్ పార్టీ లో చేరుతున్న బీఆర్ఎస్ నాయకుడు కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ అన్నారు. బుధవారం దేవరకద్ర మండలంలోని అడవి ఆజిల్లాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు గ్రామాస్తులు పాల్గొన్నారు.

దేవరకద్ర : బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

కొత్తకోటలో..

కొత్తకోట, నవంబర్ 15 : బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వంగూరు బాలమన్నెమ్మ బుధవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరారు. ఆమె చేరికతో రెండు మండలాల్లో బీఆర్ఎస్ పార్టీకి కొత్త జోష్‌ను ఇచ్చింది. అలాగే కానాయపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాజీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్‌లోకి చేరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, ప్రదీప్‌కుమార్‌గౌడ్, వెంకట్‌నారాయణ, విజయేందర్‌రెడ్డి, ప్రశాంత్, విశ్వేశ్వర్, రాజశేఖర్‌రెడ్డి, హనుమాన్ రావు, వడ్డె శ్రీనివాసులు, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

అమడబాకుల, కనిమెట్ట గ్రామాల్లో..

కొత్తకోట, నవంబర్ 15 : ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అఖండ మెజార్టీతో గెలుపొందేందుకు బుధవారం మండలంలోని వివిధ గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. అమడబాకుల గ్రామంలోని జెడ్పీ వైస్‌చైర్మన్ వామన్‌గౌడ్, కనిమెట్టలో ఎంపీపీ గుంతమౌనిక, పామాపురంలో సింగిల్‌విండో అధ్యక్షుడు వాసుదేవారెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. పేద మహిళలకు సౌభాగ్యలక్ష్మి, రూ. 400 గ్యాస్ సిలిండర్, కేసీఆర్ బీమా వంటి పథకాలు గడపగడపకు వివరించారు. అలాగే పట్టణంలోని మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, వైస్ చైర్‌పర్సన్ జయమ్మ, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పామాపురంలో ప్రచారం చేస్తున్న వాసుదేవారెడ్డి